


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 30 సెప్టెంబర్ 2025

పేజీలు - 08




# పునర్విభజన కసరత్తు

- ముగిసిన మున్సిపల్ వార్డుల పునర్విభజన ప్రక్రియ
- ముసాయిదా జాబితా సిద్ధం చేసిన స్థానిక కమీషనర్లు
- ఎర్రగుంట్లలో 7, జమ్మలమడుగులో 5, మైదుకూరులో 1 పెరిగే అవకాశం
- అభ్యంతరాలు, సవరణలకు అక్టోబర్ 6 వరకు గడువు
- అక్టోబరు 14న ఫైనల్ జాబితా.. గెజిట్ నోటిఫికేషన్

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ముందస్తు కసరత్తును ప్రారంభించింది. మున్సిపాలిటీల్లో హడావుడి మొదలైంది. వార్డుల పునర్విభజనకు శ్రీకారం చుట్టిన సర్కార్ ఆ బాధ్యతను మునిసిపల్ కమిషనర్లకు కట్టబెట్టింది. ఈనెల 29లోపు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో పునర్విభజన ముసాయిదా జాబితా రాష్ట్ర వ్యాప్తంగా సిద్ధమైంది. జిల్లాలోని జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, మైదుకూరు మున్సిపాలిటీల్లో వార్డులు పెరిగే అవకాశం ఉంది.

కాగా,..గత ఎన్నికల సమయంలో నగర పంచాయతీలుగా ఉన్న వాటిని గ్రేడ్–2 మున్సిపాలిటీలుగా హెూదా పెంచారు. దీంతో వార్డుల పెంపు, తద్వారా పునర్విభజన అనివార్యమైంది. ఎన్నికలు నిర్వహించాలంటే తప్పనిసరిగా వార్డుల పునర్విభజన చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 2011 మిగతా 2పేజీలో

## సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

### జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పాల్గొన్నారు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వార్త 2వ పేజీలో


## కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలం, 17వ డివిజన్, కార్పొరేషన్ పరిధి అంగడి వీధిలో సోమవారం కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క అంగడి వీధి–17వ డివిజన్‌లో మొత్తం 195 కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చినాయి. ఈ కార్డుల ద్వారా రేషన్ ఎంత తీసుకున్నారు, ..వార్త 2వ పేజీలో





ప్రొద్దుటూరులో సరస్వతీ దేవి అమ్మవారికి బిందెసేవ మహెూత్సవం



కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో 8వ రోజు శ్రీ అనంతపద్మనాభ స్వామి శేష పాన్పు అలంకారం అత్యంత వైభవముగా తోట ఉత్సవం నిర్వహించారు.




## సరస్వతిదేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి



**పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మాలే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రులఉత్సవాలు సోమవారంఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎనిమిదవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## జాతీయ జెండాకు ఇచ్చే గౌరవం హిందీకి ఇవ్వాలి

**ఎల్‌ఐసి హిందీ పక్షోత్సవాల ముగింపు సభలో ముఖ్యఅతిథి, హిందీ అధ్యాపకులు కె.ఎస్.ఫర్హతుల్లా**




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** జాతీయ గీతాన్ని, జాతీయ పతాకాన్ని గౌరవించినట్లుగానే మనమంతా అధికార భాష హిందీని ఆదరించి మన సంస్థల కార్యకలాపాల్లో వినియోగించాలని ప్రముఖ హిందీ ఉపాధ్యాయుడు, ప్రచారకుడు కె.ఎస్.ఫర్హతుల్లా పిలుపునిచ్చారు. ఎల్‌ఐసి ఆధ్వర్యంలో జరిగిన హిందీ పక్షోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో హిందీ విశేషమైన పాత్ర పోషించిందని అన్నారు. హిందీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడంలో మహాత్మా గాంధీ పాత్ర ప్రముఖమైనదని అన్నారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి.రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో హిందీ అమలు రాజ్యాంగబద్ధ విధి అని, దానిని తాము త్రికరణ శుద్ధిగా పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామ సుందర రావు, పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్, ఇతర మేనేజర్లు, అధికారులు సత్య ప్రసాద్, లక్ష్మీనారాయణ, రమేష్ బాబు, హరీంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు. హిందీ పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన హిందీ గీతాలాపన, అనువాదం, హిందీ పద ధారణ పోటీలలో విజేతలకు సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

## బి.కొత్తపల్లిలో స్వస్థ నారి శక్తి పరివార్




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం బి.కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బి కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నందు సోమవారం నాడు స్వస్థ నారీ శక్తి పరివార్ కార్యక్రమం గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇలాంటి ఎన్నో ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరియు ముఖ్యంగా మహిళలు అంగన్వాడీ తద్వారా గర్భవతులకు బాలింతలకు ఇచ్చే పోషక పదార్థాలను పదార్థాలను పాలు మరియు గుడ్లు క్రమం తప్పకుండా తీసుకొని మహిళలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిడుతూరు ఆరోగ్యకేంద్ర డాక్టర్ మాధవి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఒక వరం లాంటిదని కాదు మహిళలకు వివిధ పరీక్ష నిర్వహించి మహిళలు వ్యాధుల బారిన పడకుండా తమ ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రధానమంత్రి మోడీ ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు జి నాగిరెడ్డి ఎం ఎల్ హెచ్ ఓ పెంచల్ రెడ్డిబి కొత్తపల్లి ఎంఎల్‌హెచ్ పి.ప్రీతి, ఏఎన్ఎం రజియా మరియు ఆశా వర్కర్లు ఓబులమ్మ రాములమ్మ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంఎల్ హెచ్పలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పునర్విభజన కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం 2011 జనాభా లెక్కలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో ఆయా మునిసిపాలిటీల పరిధిలో ఉన్న ఓటర్లను పరిగణనలోకి తీసుకుని వార్డుల పునర్విభజనకు ప్రభుత్వం ఆదేశించింది. మునిసిపల్ కమిషనర్లకు బాధ్యతలు అప్పగిస్తూ రెండు రోజుల క్రితం ఉత్వర్వులు ఇచ్చింది. ఆ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 13 మునిసిపాలిటీల్లో వార్డులు పెరగనున్నట్లు తెలుస్తోంది. అందులో కడప జిల్లాలో ఎర్రగుంట్లతోపాటు జమ్మలమడుగు ఉన్నాయి. ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉన్నాయి. మరో ఏడు వార్డులు అదనంగా పెంపుదల జరిగినట్లు తెలుస్తోంది. అదేవిధంగా జమ్మలమడుగులో మరో 5 మున్సిపల్ వార్డులను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. వార్డుల పునర్విభజన ఎలా చేయాలన్న విషయమై పక్కా విధివిధానాలను రూపొందించిన ప్రభుత్వం అందుకు నిర్దేశిత గడువును విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఈనెల 29వ తేదీలోపు వార్డుల పునర్విభజన పూర్తిచేసి ముసాయిదాను విడుదల చేయాలని స్పష్టం చేసింది. ఆమేరకు పునర్విభజన ముసాయిదా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రజాప్రతినిధులు, మునిసిపల్ కౌన్సిల్ నుంచి అభ్యంతరాలు, సూచనలకు అక్టోబర్ 6 (ఏడు రోజులు), వార్డుల విభజన ప్రతిపాదనలను కలెక్టర్ ఆమోదం తెలిపేందుకు అక్టోబర్ 8 (రెండు రోజులు), కలెక్టర్ నుంచి మున్సిపల్ రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ అనుమతి కోసం పంపేందుకు అక్టోబర్ 10, కమిషన్ ఆమోదానికి అక్టోబర్ 12 గడువు నిర్ణయిం చింది. ఆమోదం పొందిన జాబితాతో కూడిన గెజిట్ నోటిఫికేషన్ తుది గడువును అక్టోబర్ 14గా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విభజన ప్రక్రియ ఆయా పట్టణాలలో ఈశాన్యం వైపు నుంచి మొదలు పెట్టి క్లాక్ వైజ్ పూర్తిచేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**ఎర్రగుంట్ల, జమ్మలమడుగులో వార్డులు పెంపు..**

జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో స్వల్పంగా వార్డులు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో ప్రస్తుతమున్న వార్డులను 20 నుంచి 27కు పెంచుతూ రాష్ట్ర డైరెక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జమ్మలమడుగు మున్సిపాలిటీలో కూడా 5 వార్డులను పెంచుతూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక మైదుకూరు మున్సిపాలిటీలో ఒకటి అరా పెరగవచ్చని తెలుస్తోంది. మిగిలిన మున్సిపాలిటీల్లో ఎటువంటి పునర్విభజన మార్పులు ఉండకపోవచ్చు.

**వార్డులో ఓటర్ల సంఖ్య తగ్గే అవకాశం..**

కాగా వార్డుల పెంపుతో వార్డుల్లో ఓటర్ల సంఖ్య తగ్గనుంది. గతంలో సగటున 1,200 మంది ఓటర్లు ఉండగా విభజన అనంతరం 900 మందిలోపే ఉండే అవకాశం ఉంది. వార్డుల పునర్విభజన ప్రభావం రిజర్వేషన్లపై కూడా పడనుంది. గత ఎన్నికల నాటి నుంచి రిజర్వేషన్ల ఖరారులో కొత్త ప్రక్రియ అమలు చేశారు. ఈ మేరకు రాబోయే ఎన్నికల్లో ఇదే ప్రక్రియ కొనసాగించాల్సి ఉంది. కానీ వార్డుల పునర్విభజన జరిగే మునిసిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్ కు మళ్లీ కొత్త ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంది. ఆయా వార్డుల పరిధిలో కులాలను బట్టి రిజర్వేషన్ ఖరారు చేయనున్నారు. వార్డుల పునర్విభన కసరత్తు మొదలుకావడంతో మునిసిపల్ ఎన్నికల ప్రక్రియ మొదలైనట్లే. అయితే జిల్లా మున్సిపాలిటీలపై రిజర్వేషన్ల ప్రభావం ఉండకపోవచ్చు. ఏదిఏమైనప్పటికీ మున్సిపాలిటీల్లో ఎన్నికల కసరత్తు మొదలైందని చెప్పవచ్చు.

## సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 149 ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి అందించారు, ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్ పాల్గొన్నారు.

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు తీసుకోలేదు అనే వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయి" అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులను దృష్టిలో పెట్టుకుని 65 సంవత్సరాల పైబడిన వారికి రేషన్ ఇంటివద్దకే ఇవ్వడానికి సచివాలయం సిబ్బందిని కేటాయించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి ప్రజాభిముఖ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు" అని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్.ఓ, యం.పి.డి.ఓ , రెవెన్యూ సిబ్బంది, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో ఘనంగా కలశోత్సవము



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో ఘనంగా రాష్ట్ర కమిషనర్ ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్ర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ప్రాంగణంలో కలశోత్సవము ఘనంగా నిర్వహించారు .ఈ ఉత్సవంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం పూర్వపు మఠాధిపతులు పూజ్యశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వామి వారు వారి ధర్మపత్ని ఉమాదేవి భక్తులు ,పుర ప్రజలు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దీవెనలు అందుకున్న ఎమ్మెల్సీ



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విజయదశమి దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఆర్యవైశ్యుల ఆహ్వాన మేరకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరుకాగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆహ్వానం పలికి దృశ్యాలువ గజమాలతో సత్కరించి అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించి వేద పండితులచే దీవెనలు పొందడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 'బొమ్మల కొలిమి' ఎమ్మెల్సీ ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు, కరుణ-కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశ్య సంఘ విభాగాల సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు

**తహసిల్దార్ శోభన్ బాబు, సీఐ విశ్వనాథరెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం ద్వారా కనిపించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ శోభన్ బాబు అన్నారు. మండల పరిధిలోని చిలమకూరు గ్రామం లో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు పౌర హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మత వర్ణ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా సోదరుభావంతో ఉండాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని ఎవరు కూడా కులం మతం పేరిట దూషించడం చేయవద్దని సూచించారు ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. సిఐ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగిన సతపరమైన చర్యలు ఉంటాయని భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా శిక్షార్హులవుతారని అన్నారు. అందరూ ఐక్యమతతో శాంతియుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరత్ కుమార్ ఎంపీటీసీ సభ్యులు నవీన్ లతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డుతో పారదర్శక సేవలు

**అక్రమాలకు చెక్ - లబ్ధిదారులకు మేలు**
**టెక్నాలజీతో ముందుకు ఆంధ్రప్రదేశ్-చంద్రబాబు విజన్‌కి నిదర్శనం**
**దిగువపల్లిలో - సుధా మదన్ మోహన్ రెడ్డి**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని దిగువపల్లి సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డులను డీలర్లు సచివాల సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన టిడిపి నాయకుడు సుధా మదన్మోహన్ రెడ్డి, ఈ సందర్భంగా మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డు ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ సౌకర్యం అందుతుందన్నారు, స్మార్ట్ కార్డు మీద ఉన్న %ు=% కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు, వారు రేషన్ తీసుకున్నారా లేదా, ఏ ఏ వస్తువులు తీసుకున్నారు వంటి అన్ని వివరాలు స్పష్టంగా కనిపిస్తాయన వివరించారు, ఈ విధంగా పారదర్శకతతో పాటు ప్రభుత్వ పథకాలు లక్ష్యానికి చేరుతాయని అన్నారు, అంతేకాకుండా, మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో కూడా ఈ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు, స్మార్ట్ కార్డు ఒక్కటే ఇలా ఒకే సమయంలో రేషన్, ట్రాన్స్‌పోర్ట్ వంటి పలు సేవలకు లింక్ చేయబడుతున్నందున ఇది టెక్నాలజీ పరంగా గొప్ప అడుగని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే దృక్పథంతో, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేధావితనం, ప్రజల కోసం చేసే పాలనకు నిదర్శనం అని కొనియాడారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిల నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి మార్గంలో కొనసాగుతోందన్నారు, వీఆర్వో పోతులూరయ్య, ఎస్.రమణారెడ్డి, వై.శివారెడ్డి, వై.ఓబుల్‌రెడ్డి, కే. శివా రెడ్డి, సర్పంచ్ ఎన్ కులాయప్ప, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..


# సున్నపురాళ్లపల్లె గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో ఓబులమ్మ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లె గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ సున్నపురాళ్లపల్లె గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి తడి చెత్త పొడి చెత్త సేకరణ పై ప్రజలు ఇంటి వద్దకు వెళ్లి ఆరా తీశారు. ట్యాంక్ వద్ద ఏ విధమైన కంపచెట్లు లేకుండా పరిశుభ్రతగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి పైపులైన్ లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు లీకేజీలు నివారించాలని తగు సూచనలు సలహాలు అందించారు. ప్రజలతో గ్రామంలోని పారిశుధ్యం చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతున్నది మీరు సంతృప్తిగా ఉన్నారా లేదా మొదలగు విషయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయం కూడా సందర్శించి పరిపాలన ఇంకా బాగా జరుగుటకు తీసుకోవలసిన చర్యల గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డివిఎల్‌డివో రామాంజనేయరెడ్డి ,ఎంపీడీవో వెంకటరమణయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# దేవస్థానం ఛైర్మన్‌గా పివి రమణ

**దేవస్థానం అభివృద్ధికి కృషి చేయండి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి ఛైర్మన్‌గా టిడిపి సీనియర్ నేత పివి రమణ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం స్థానిక శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి, పివి రమణకు ఛైర్మన్ నియామక పత్రాన్ని అందజేశారు. దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని బిటెక్ రవి విజ్ఞప్తి చేశారు. అలాగే ఛైర్మన్ పివి రమణ మాట్లాడుతూ పాలక మండలి సభ్యుల సమిష్టితో దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని, ఆయా సమస్యలను అధిగమిస్తామన్నారు.

# చదువుల తల్లి సరస్వతీ రూపంలో అంకాలమ్మ అమ్మవారు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను సరస్వతి దేవి దూరం చేస్తుందని అంకాలమ్మ దేవస్థానం ప్రధాన అర్చకులు సురేష్ బాబు పేర్కొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణంలో అంకాలమ్మ దేవి ఆలయంలో ఎనిమిదవ రోజు అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వీయుజ శుద్ధ సప్తమి ఎనిమిదవ రోజు రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ఎనిమిదవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం సరస్వతీ దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి బిందే సేవ కార్యక్రమం

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బిందెసేవ కార్యక్రమాలను, పబ్బుతి రాము ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రంసందర్భంగా. భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య యూత్ సభ్యులు సాంప్రదాయ దుస్తులు ధరించి, కలశ బిందెలో అమ్మవారి ప్రతిరూపాన్ని అలంకరించి తలపై పెట్టుకొని ఊరేగింపుల పురవీధులలో జై వాసవి జై జై వాసవి అంటూ భక్తిశ్రద్ధలతో బిందే సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఆర్యవైశ్య సభ్యులు సంబంధిత ఆర్యవైశ్య సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు**



కలసపాడు మేజర్ న్యూస్ కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, సాధికారపు రంతు మండల అధ్యక్షులు, నిర్మల దేవి, స్థానిక సర్పంచ్, శివలీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారిణి, డా.శైలజ, డా.సాయితేజలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అన్నిస్టాల్స్, సందర్శించారు. రాయలసీమ గ్రామీణ బ్యాంకు మేనేజర్, వారి సిబ్బంది, క్షయ వ్యాధి గ్రస్తులకు, ముగ్గురికి టీ.బి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో పోషకాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు పౌష్టికాహారం గురించి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గర్భవతులకు వివరించడం జరిగినది చిన్నపిల్లలకు టీకాలు వేయడం ఆ టీకాలు వేయడం వల్ల పిల్లలకు వచ్చే ప్రాణాంతకమైన వ్యాధుల నుండి కాపాడుకోవచ్చునని, వృద్ధులకు మధుమేహం రక్తపోటు పరీక్షలు, కంటి పరీక్షలు చేయడం జరిగినది,యుక్త వయసు బాలికలకు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, శానిటేషన్ పాడ్స్,బాలికలకు వైద్యాధికారులు వివరించడం జరిగినది,అక్కడ ప్రజలకు రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ గర్భాశయ ము ఖద్వారా క్యాన్సర్ గురించి అవి ఎలా వస్తాయో ఏ కారణాల వల్ల వస్తాయో వివరించడం జరిగినది.మొత్తం 278 మంది ప్రజలు హాజరయి నమోదు చేసుకొన్నారని వైద్యులు తెలిపారు. పోరుమామిళ్ళ సబ్ యూనిట్ ఆఫీసర్ టి.నరసింహారెడ్డి అక్కడి ప్రజలకు మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు,లాంటి జ్వరాలు ఎలా వస్తాయో అవి రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, దోమలను నియంత్రణ చేసే పద్ధతులను, ఫ్రైడే డ్రైడే గురించి ప్రజలకు వివరించడం జరిగింది, మధుమేహం రక్తపోటు కలవారు తప్పనిసరిగా క్షయపరీక్షలు చేసుకోవాలని ఈ జబ్బు ప్రారంభ దశలో కనుక్కొని వైద్యం చేయించుకుంటే తప్పక నయమవుతుందని క్షయ, క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తే ఎవరు కూడా భయపడనవసరం లేదని సరైన సమయంలో చికిత్స చేయించుకుంటే నయమవుతుందని అక్కడ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎముకల వైద్య నిపుణులు డా. ఎం.ఏ.రవి నరసింహం, ప్రసూతి వైద్యురాలు డా.అఖిల కంటి వైద్య నిపుణులు కృష్ణ దేవరాయలు, చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్. మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట సుబ్బమ్మ హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి ఖాదర్ భాష, సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, స్టాస్ నర్సస్, అరుణ, మాధవి, మల్లేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్, స్వాతి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశలు, మండల ప్రజలు పాల్గొనడం జరిగినది,.


# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## పురపరిపాలన శాఖ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

Tender Notice No.18 to 20/2025-26/E1, Dt: 29-09-2025

**పులివెందుల పురపాలక సంఘము నందు అభివృద్ధి పనులకు సంబంధించి దిగువ తెలిపిన మేరకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు కోరడమైనది.**

| వ. నెం. | టెండరు నోటీసు నెం | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
|---|---|---|---|
| 1 | 18 to 19/2025-26 General Funds | 2 | రూ. 27.20 లక్షలు |
| 3 | 20/2025-26 15th FC Grants | 1 | రూ. 16.76 లక్షలు |

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ప్రారంభపు తేదీ : 01-10-2025 ఉ 11.00 గం,
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడింగ్ ముగింపు తేది. 15-10-2025 మ.3.00 గం,
బిడ్స్ స్వీకరణ చివర తేది. 15-10-2025. మ. 3.30 గంటలకు
బిడ్స్ తెరుచు తేది. 15-10-2025 సా.4.30 గంటలకు
తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అంటే www.ap.eprocurement. gov.inలో చూడవచ్చును. ఫోన్. 9866556185.

కమీషనర్
పులివెందుల పురపాలక సంఘము

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ: 52 మంది లబ్ధిదారులకు రూ. 39.26 లక్షలు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం పులివెందుల పట్టణం లోని ఎమ్మెల్సీ ఇంటి దగ్గర అర్హులైన 52 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓ రమణ రెడ్డి, డి వి సుబ్బారెడ్డి,ఎస్ .జయచంద్రా రెడ్డి సుబ్బారెడ్డి,రమణరెడ్డి, గంగి రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, తాళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్,నరసింహా రెడ్డి, మల్లెల శ్రీను, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఓట్ల చోరీని అరికట్టాలి

## మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేసే ఓట్ల చోరీని, ఓటర్ల జాబితాలో అవకతవకలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం పులివెందుల లో పులివెందుల నగర అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి అద్వర్యం లో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం సక్రమంగా నడవాలంటే ఏదో ఒక వ్యవస్థ అవసరమని ,అందులో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశానికి అనుకూలంగా ఉంటుందని మన రాజ్యాంగ నిర్మాతలు మనకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఇచ్చారని అన్నారు .పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణవాయువు అని ,అటువంటి ఎన్నికలకు అవకతవకలు లేని సక్రమమైన ఓటర్ల జాబితా గుండె కాయ లాంటిదని వారన్నారు. దురదృష్టవశాత్తు ఓటరు జాబితా తప్పుల తడకగా తయారు అయిందని ,ఎన్నికల్లో డబ్బు పంపిణీ విచ్చలవిడిగా సాగుతోందని, సైక్లింగ్ ,రిగ్గింగు, దొంగ ఓట్లు వేయడం పరిపాటి అయిందని దీనివలన ప్రజాస్వామ్యం అప హాస్యం పాలవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు .బిజెపికి అనుకూలంగా లేని చోట్ల వ్యతిరేకంగా పడ తాయని ఓటును ఓటరు జాబితాల నుండి తొలగించడం ,బిజెపికి అనుకూలంగా ఉంటుందని అనుకున్న చోట్ల భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పించడం పరిపాటి అయిందని వారు అన్నారు. బీహార్ లో బిజెపికి ఓట్లు పడవన్న బూతుల నుండి65 లక్షల మంది ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించారు. ఆన్లైన్ ద్వారా వెరిఫికేషన్ లేకుండా తొలగిస్తున్నారు. బిజెపికి అనుకూలంగా ఉన్నచోట దొంగ ఓట్లను చేర్పించడం సర్వసాధారణం అయిపోయింది .కొన్నిచోట్ల జనాభా కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటున్నారు. ఇంటి నెంబర్ లేకుండా అనేక మంది ఓటర్లు ఉన్నారు . ఒకే ఇంటిలో వందల కొద్ది ఓటర్లు ఉన్నారు .పోలింగ్ రోజున సైక్లింగ్ , రిగ్గింగు సర్వసాధారణమైంది. డబ్బు పంపిణీ విపరీతమయింది.ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో అటు టిడిపి, ఇటు వైకాపా ఓటుకు 5000 రూపాయలు పంచడం అందరికీ తెలిసిన విషయమే. దీనివలన ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారింది .ఎన్నికల కమిషన్ నియామకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చెప్పుచేతల్లోకి పోయింది.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ,రాజ్యాంగ పరీక్ష కోసం కాంగ్రెస్ పార్టీ ఈ విషయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో సంతకాల సేకరణ ఉద్యమం దేశవ్యాప్తంగా చేపట్టింది. అందులో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది .అందులో భాగంగా సోమవారం పులివెందుల నియోజవర్గంలో, పులివెందుల మునిసిపాలిటీ లోని ఎస్ సి ,ఎస్ టి కాలనీ లో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండలాద్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, సింహాద్రిపురం మండలాధ్యక్షులు యదుగురి శ్రీ హర్ష రెడ్డి,జిల్లా కార్యదర్శి రమేష్,మహిళా నాయకులు విజయ తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

## వైసీపీ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే అధికారులు పేర్లు నమోదు అధికారులు డిజిటల్ బుక్..

## ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ కార్యకర్తలకు భరోసా



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతాష్ఠితకంగా చేపట్టిన వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ సోమవారంఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే గార్లు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చుఅన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో పందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్స్ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్మోహన్ రెడ్డి గారు చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే సుధమ్మ అన్నారు..ఎన్నికల సమయంలో కేవలం ఓట్ల కోసం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయుటలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగ విఫలమైంది గతంలో కులమతాలకు పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందజేసిన ఏకైక సీఎం మా జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ పరిశీలకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, నియోజకవర్గ ఏడు మండలాల పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు,సర్పంచులు, కౌన్సిలర్లు, పలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అలంకారంలో ఈశ్వరి దేవి అమ్మవారు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు మున్సిపాలిటీలోని మైదుకూరు రోడ్డు లో వెలసిన శ్రీ జగన్మాత ఈశ్వరీ దేవి ఆశ్రమము లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఈరోజు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినది . ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ కుంకుమార్చన పూజ పంచామృతాభిషేకము నవగ్రహ పూజ నవగ్రహ శాంతి హోమము జ్ఞాన సరస్వతి దేవికి ఇష్టమైనటువంటి హోమకంకేర్యములు భక్తి భావంతో జరిగినవి .భక్తులు అధిక సంఖ్యలో ఉదయం నుండి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకొనుట జరిగినది .ఈరోజు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి మాతకు ప్రత్యేక ఉభయ దాతలుగా పబ్బతి సత్యనారాయణ శ్రేష్టి వీరి శ్రీమతి హైమవతి కుమారులు ధర్మతేజ సాయి కృష్ణ పబ్బతి చంద్రశేఖర్ శ్రేష్ఠ వీరి శ్రీమతి వసంత లక్ష్మి కుమారుడు వెంకట సాయి సుమంత్ కుమార్తె వెంకట సాయి సుదీప్తి దరిసా వెంకటేశ్వర్లు శ్రేష్ఠి వీరి శ్రీమతి సుధా వాణి కుమార్తెలు పల్లవి శ్రావణి మరియు వీరి తల్లి సీతమ్మ రవీంద్రారెడ్డి వీరి శ్రీమతి లక్ష్మీదేవి కుమారుడు వెంకట నాగ శరత్ కుమార్ రెడ్డి కుమార్తె దీక్షిత రెడ్డి . వెలవర్తి వెంకటేశ్వర రెడ్డి వీరి శ్రీమతి సరస్వతి కుమార్తె ప్రత్యూష . ప్రధాన ఉభయ దాతలుగా పూజా కార్యక్రమంలో పాల్గొనుట జరిగినది .ఉదయం నుంచి జరుగుతున్న ఇచ్చుటి కార్యక్రమాల నిర్వహణలో కమ్మర వెంకట రాజేష్ చిన్న బ్రహ్మయ్య చారి సి.వి నాగేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న ఎం. ఎల్. ఏ. పి కృష్ణ చైతన్య రెడ్డి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం గతంలో ఉన్న పాత రేషన్ కార్డు స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగింది.. ఇప్పటికే ఇవి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఆయా ప్రాంత నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ స్మార్ట్ కార్డ్ పంపిణీలో భాగంగా కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, చీమల పెంట గ్రామంలో కమలాపురం శాసనసభ్యులు, యువ నాయకులు పి కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొని ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్డు ప్రత్యేకతలో క్యూ ఆర్ కోడ్ పొందు పరచడం విశేషమని దీని ద్వారా వినియోగదారుడు ప్రతినెల రేషన్ తీసుకుంటున్నాడా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవచ్చని, ఈ కార్డు వల్ల రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉండదని, అలాగే ఈ కార్డులో రకరకాల ఫీచర్స్ పొందు పరిచారని తెలిపారు.. ఆధార్ కార్డు తరహాలో ఉన్న ఈ స్మార్ట్ రేషన్ కార్డు చాలా బాగుందని ప్రజలు చెప్పుకోవటం విశేషం. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ఎస్ పి జి ఆర్,, కొత్తూరు కిషోర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రతాపరెడ్డి, పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో ఉద్యమం ఉధృతం... 15 నుంచి నిరసనలు

**-ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు కు జేఏసీ నాయకులు సమ్మె నోటీసులు అందజేత - దశలవారి ఆందోళనకు కార్యచరణ**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు అన్నారు. సోమవారం ఆర్టీపీపీలో జేఏసీ నాయకులు సీఈ వాసుదేవరావును కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 15 నుంచి 25 సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఉద్యోగులు స్పష్టం చేశారు. కార్మికులకు ఏడాదినరగా నాలుగు డీఏలు ఇవ్వకపోవడం పిఆర్సి ప్రకటించకపోవడం అయ్యారు కూడా లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని ఉన్నతాధికారులు సమావేశాల్లో హామీలు ఇచ్చిన అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన శాఖలోని అన్ని విభాగాల ఉద్యోగులతో పాటు పదవీ విరమణ పొందిన వారికి గ్రూప్ మెడీక్లెమ్ పాలసీ అమలు చేయాలన్న డిమాండ్ పై ప్రభుత్వం మౌనం వహిస్తుందని తెలిపారు. 1999-2004 మధ్యలో ఉద్యోగంలో చేరిన వారందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులకు థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేసి నేరుగా విద్యుత్ సంస్థలే జీతాలు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న విశాఖలోని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద నిరసన, 13న చలో విజయవాడ పేరుతో భారీ ఆందోళన, 14న అన్ని సంస్థలు వర్క్ టు రూల్ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్పందించని పక్షంలో 15 నుంచి నిరవదిక సమ్మె బాటపడతామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయసు నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రశాంతి నిలయాలు

**- భాగవత సప్తాహం మోక్షానికి సోపానం. - ప్రభుత్వం భాగవతులకు కళాకారుల పింఛన్ ఇవ్వాలి. - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రశాంతి నిలయాలని ,భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.అనంతపురం జిల్లా ,ఎల్లనూరు మండలం , పాత పల్లి గ్రామంలో సీతారామ లక్షణ హనుమత్ సమేత దేవస్థానం నందు జగద్గురు ఆదిశంకరాచార్య భాగవత సమాజం ఆధ్వర్యంలో 24వ భాగవత పఠన ,శ్రవణ యజ్ఞం కార్యక్రమం నందు తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక కేంద్రాలు, ఆధ్యాత్మిక సమావేశాలు ప్రశాంతిని కలిగిస్తాయని అన్నారు. పురాణ ఇతిహాసాలైన రామాయణం ,మహాభారతం ,మహా భాగవతం భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని, సమాజానికి నిత్య దిక్సూచికలని తులసి రెడ్డి అన్నారు. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణం చెబుతుంది. ధర్మార్థ కామ మోక్షాలను బోధించే ధర్మశాస్త్రమే మహాభారతం. శ్రీమన్నారాయణ ని దశావతారాల గాథా వైభవ వర్ణనే మహాభాగవతం. ఇది ఒక అమృత భాండాగారం. ప్రహ్లాదుడు, ధృవుడు ,ముచికుందుడు ,అంబరీష్యుడు, కుచేలుడు తదితర భాగవతోత్తముల గాథల ద్వారా జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అన్నారు.సమాజ హితం కోసం కృషి చేస్తూ నిరంతరం ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధిస్తున్న భాగవతులను కళాకారులుగా గుర్తించి వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ భాగవత భక్త సమాజ మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, భాగవతులు పురుషోత్తం రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,శివశంకర్ రెడ్డి, ఉమామహేశ్వరీ,జయమ్మ ,శివనాగిరెడ్డి,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న , బండారు వెంకటేశు,చినకోట్ల నాగరాజు , ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగులు కాదా?

**- ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి**



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులలో కొందరికి మాత్రమే కొన్ని ప్రయోజనాలు వర్తింపజేయడం సరికాదని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం కేవలం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానం వర్తింప చేస్తే,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆల్ ఇండియా సర్వీస్ ఉద్యోగులకు మాత్రమే ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ 14% ను వర్తింపజేసేలా జీవో.ఆర్.టి నెంబర్ 1338 మరియు 1793 లను విడుదల చేయడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులందరికీ ఒకే రకమైన ఆర్థిక ప్రయోజనాలను అమలు పరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ను అమలు చేయాలని చెప్పి నెత్తి నోరు కొట్టుకుంటుంటే వారి గోడును పట్టించుకోకుండా గత ప్రభుత్వ పెద్దలు కేవలం ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు మాత్రమే వర్తింపజేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వారి ఉద్యోగులకు ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ 14%ను ప్రతినెల ఉద్యోగుల సిపిఎస్ ఖాతాకు జమ చేస్తుంటే మన రాష్ట్రంలోని లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటు 10 శాతం నుండి 14 శాతానికి పెంచి సిపిఎస్ ఉద్యోగుల ఖాతాకు జమ చేసేలా ఉత్తర్వులు వెలువరించాల్సింది పోయి, ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఆల్ ఇండియా సర్వీసు ఉద్యోగులకు మాత్రమే ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ 14% వర్తింపజేసేలా ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను విస్మరించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగులు కారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2003 డిఎస్సి ఉపాధ్యాయులందరికీ కేంద్ర ప్రభుత్వ మెమో 57ను వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటును 14 శాతం నాకు పెంచి సిపిఎస్ ఉద్యోగుల ఖాతాలకు జమ చేయాలన్నారు.

# అట్టహాసంగా పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

**- ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన బిటెక్ రవి**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఇఓ హనుమంతరావు పర్యవేక్షణలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) హాజరయ్యారు. అలాగే దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, నాయకులు మహమ్మద్ షబ్బీర్, వీరభద్ర, రామగంగిరెడ్డి, శివకృష్ణారెడ్డి, తెలంగాణవలి, మహమ్మద్, డక్కారమేష్, సుష్మా, గాలి హరి, రవిశంకర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజలకు టెక్నాలజీ సౌకర్యాలు తహసీల్దార్ శ్రీవాణి - చంద్రబాబు విజన్ ఫలితం ఒక్క కార్డుతో ఎన్నో సౌకర్యాలు - టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి..**





**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు గ్రామం మూడో వార్డు, మరియు పుల్లారెడ్డిపేట ఎనిమిదవ వార్డులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం భవ్యంగా నిర్వహించబడింది, ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీవాణి, మండల టిడిపి అధ్యక్షుడు మరియు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు, తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడతాయి అన్నారు, ఈ కార్డుల ద్వారా ప్రతి నెలా తీసుకునే రేషన్ వివరాలు, రేషన్ కార్డులో ఎంతమంది సభ్యులు ఉన్నారు, ఎక్కడ తీసుకున్నారు వంటి అన్ని సమాచారం కార్డుపై ఉన్న QR కోడ్ ద్వారా స్కాన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు, ఇది పూర్తి స్థాయిలో పారదర్శకతకు దోహదం చేస్తుంది. టెక్నాలజీని ముందుగానే వినియోగిం చుకుంటూ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన సౌకర్యాన్ని అందిస్తోందని ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలన్నారు, మన స్థానిక ఎమ్మెల్యే వచ్చి ఈ కార్డులు మీకు అందజేయాలని అనుకున్నారు, వేరే మండలాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమాలలో ఉండటంవల్ల ప్రజలకు అందించే స్మార్ట్ కార్డ్ ల కార్యక్రమాన్ని ఆపకూడదని వల్లూరు మండల ప్రజలకు అందిం చాలని ఎమ్మెల్యే తెలిపారన్నారు, అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని టెక్నాలజీ అంటే చంద్రబాబు నాయుడు విజన్. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా ప్రజలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు, ఈ కార్డు కేవలం రేషన్ తీసుకునే కార్డు మాత్రమే కాదు దీనిని బస్సుల్లో మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణానికి కూడా ఉపయోగపడుతుందన్నారు, ప్రతి కుటుంబానికి రాష్ట్రం అండగా నిలుస్తోందని అక్రమాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఈ QR కోడ్ ఆధారంగా పూర్తిగా నియంత్రణ సాధ్యమవుతుందన్నారు, గత ప్రభుత్వాల మాదిరిగా కూటమి ప్రభుత్వం వాగ్దానాలకే పరిమితం కాకుండా, ప్రజలకు చెప్పనివి కూడా చేస్తూ, అభివృద్ధిని చేసి చూపిస్తున్నామన్నారు, కమలాపురం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మరియు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు ఆహర్నిశలు కష్టపడుతున్నారన్నారని అన్నారు, ప్రతి వీధికి సిసి రోడ్లు, పారిశుభ్రతపై ప్రత్యేక దృష్టి. ప్రతి రైతు కుటుంబ అభివృద్ధే వారి ఆశయం, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు, రైతులకు మేలు మరియు ప్రజల ఆరోగ్యం విద్య ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాలు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే ఆయన ధ్యేయం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, వీఆర్వోలు కాజా, సుబ్బరాయుడు, డీలర్లు రామ తులసి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, టిడిపి నాయకులు సదాశివరెడ్డి, మద్దూరి సురేష్, కార్డు లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు..

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

## జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

**కడప కలెక్టరేట్ - మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పరిశీలిస్తే..



కడప బెల్లం బండి చెందిన షేక్ మొహమ్మద్ అద్నాలకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీని సమర్పించారు.సికేదిన్నె మండలానికి చెందిన చెందిన శివానందరెడ్డి విశ్వనాథ పురానికి చెందిన బరియల్ గ్రౌండ్ నందు సిసి రోడ్డు సాంక్షన్ చేసి ఎండోమెంట్ ఇచ్చారని పనులు ఇంతవరకు మొదలు పెట్టలేదని పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.వేంపల్లి మండలం బక్కన వారి పల్లి గ్రామానికి చెందిన శంకర్ నాయక్ తమ భూమిని సర్వే చేయించి ఇవ్వాలని కోరుతూ అర్జీని సమర్పించారు.సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్" కార్యక్రమం లో భాగంగా జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం కమర్షియల్ టాక్స్ శాఖ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ సభా భవన్ హాల్లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, ఎస్డీసి వెంకటపతి, డి ఆర్ డి ఎ పి డి రాజ్యలక్ష్మి, జిల్లా పర్యాటక శాఖ అధికారి సురేష్,,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శివయ్యకు విశేష పూజలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మిట్టమ ల్లేశ్వరుని ఆలయంలో దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం, ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర " నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి, నిర్వ హకులు మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలి

**- 1439 మందికి 23 కోట్లు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు**

**- వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు పోలు రామమోహన్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు వడ్డీలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని దువ్వూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారము స్థానిక సహకార సొసైటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహకార సొసైటీ అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా1439 మంది సభ్యులకు 23 కోట్ల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న రైతుల ందరూ సకాలంలో వడ్డీలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచిం చారు. త్వరలో కొత్త రుణాలు కూడా మంజూరు చేస్తామని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సొసైటీని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అధ్యక్షులు రామమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బోధనపు శివ శంకర్ ,మార్తల వెంకటేశ్వర రెడ్డి , డిసిసి బ్యాంక్ మేనేజర్ ఎన్.శ్రీనివాసుల రెడ్డి , సూపర్వైజర్ పి.విజయలక్ష్మి, సొసైటీ సీఈవో జి. రామ మోహన్ , టిడిపి నాయకులు గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా , బందే ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌరవనీయులు మల్లికార్జున కరిగే ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు గౌరవనీయులు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు... 'ఓట్ చోర్... గద్ది చోడ్' కార్యక్రమం అమలులో భాగంగా ప్రజల సంతకాల సేకరణ ఉద్యమాన్ని ఉధృతం చేసే దిశగా కడప నగరంలో స్థానిక రెండవ గాంధీ విగ్రహం వద్ద 30.9. 2025 అనగా మంగళవారం ఉదయం 10 .00 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాను. కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగేతాము మాత్రమే హితులు, సన్నిహితులు ప్రజలను కూడా పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ లీడర్ సమిష్టిగా ఓట్ల చోరీ నీ నిరోధించేందుకు ప్రజల మద్దతు కూడగట్టే చర్య కు మద్దతుగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేద్దాం మయానా రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్, 31వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, అధ్యక్షుడు, మైనార్టీ విభాగం



# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన శ్రీ కన్యకా పరమేశ్వరి బింద సేవా కార్యక్రమం

### మూడు రోజులపాటు బింద సేవ కార్యక్రమం నిర్వహిస్తాం. - బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం..

**బద్వే ల్ మేజర్‌న్యూస్ :** బద్వే ల్ పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రంసందర్భంగా. సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి బింద సేవా కార్యక్రమాన్ని కొలపర్తి శివరామకృష్ణ ద్వారా వైబో పెత్తముగా నిర్వహి స్తున్న ఆర్యవైశ్య వర్ధక సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి బింద కలిశం సేవలో పాల్గొనేందుకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాన రహదారులైనటువంటి నాలుగు రోడ్లలో అమ్మవారు తిరుగు హద్దుల వరకు మంగళ వాయిద్యాలు నడుమ ప్రతి ఆర్యవైశ్య స్వగృహమునందు స్వయామే అమ్మవారు వచ్చినట్లు యువకులు వాసవి మాత జపం చేసుకుంటూ స్వయానే ఆర్యవైశ్య మహిళను అమ్మవారి కలిశానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూరము అందజేస్తారు. ఈ కార్యక్రమాన్ని మూలా నక్షత్రం సందర్భంగా పట్టణంలో సోమవారం నుంచి బుధవారం వరకు అమ్మవారి బింద సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తా మన్నారు. అమ్మవారి కలిస సేవా కార్యక్రమం లో భాగంగా విచిత్ర వేషాదరణ చూపరులను ప్రత్యేకంగా ఆకర్షించుకున్నాయి . సూర్యోదయపురం నుంచే అమ్మవారి కలిశాన్ని యువకులు నిష్ఠ నియమాలతో ఉపవాసాలు ఉండి వారి శిరోధార్యముపై కలిశాను మోసి తమ తమ కోరికలు నెరవేర్చాలంటే భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటూ సేవా కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తారు. అనంతరం సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య యువకులకు వర్తక సంఘం వారు ప్రత్యేక పూజలు జరిపించి వారికి తీర్థప్రసాదాలు అందజేస్తారు అనంతరం యువ కులకు అన్న ప్రసాద లు పంపిణీ చేస్తారు. కార్యక్రమంలో ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్య ప్రవర్తక సంఘం కమిటీ సభ్యులు కొప్పరపు వెంకటరమణ లక్ష్మణరావు దరిసా సుబ్రహ్మణ్యం బింద సేవ ఆర్గనైజర్ కోలపర్తి శివ రామకృష్ణ రావు ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు భూపాలం రాఘవ కార్యదర్శి చింతకుంట రవి కుమార్ సుబ్ర హ్మణ్యం ( సుబ్బు) గుబ్బ వెంకట సుబ్బయ్య మేడ సునీల్ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు ఆర్యవైశ్య యువకు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . అనంతరం కీర్తిశేషులు ఇన్నమూరి పద్మనాభయ్య జ్ఞాపకార్థం మూలా నక్షత్రం సందర్భంగా బద్వేల్ పట్టణంలోని ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కొరకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని ఆరగించారు పలువురు మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం చాలా గొప్ప సంకల్పం అని పలువురు. అభినందించారు.



## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు, విద్యార్థులు, రెవెన్యూ, వివిధ శాఖల కార్యాలయం వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి మండల అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలువురితో అర్జీలు స్వీకరించారు, తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖల కార్యాలకు వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో కానీ పరిష్కారాలను, రెవెన్యూ డివిజన్ , లేదా జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ మాల మహాసేన నూతన కమిటీఎన్నిక



**కడప టౌన్ ,మేజర్‌న్యూస్ :** నగరంలోని జై భీమ్ మాల మహాసేన కార్యాల యంలో సోమవారం రాష్ట్ర అధ్య క్షులు సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి చైతల్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మాలల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు . ఇకనుంచి ఏపీ జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యటిం చి మాలల హక్కుల కోసం కృషి చేస్తామని చెప్పారు. రాబోయే రోజులలో జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి రాజ్యాంగం పట్ల అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల అవగాహన కల్పిస్తామన్నారు. అంతే కాకుండా కడపలోని ప్రతి డివిజన్లో పర్యటించి వాళ్ళ సమస్యలు తెలుసు కుని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యల పరిష్కారం కోసం వారు కృషి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా నూతన కమిటీ లో జిల్లా గౌరవ సలహా దారులుగా జ్ఞాన ప్రకాశం , కొ మ్మలపాటి దివాకర్ బాబు, ఉపాధ్యక్షులుగా బియ్యాల లారెన్స్ ,రత్నకుమారి , ప్రధాన కార్య దర్శిగా వై శేఖర్ , బందెల రవిశంకర్, కార్యదర్శిలుగా వసంత్ ,రాజామణి లు ఉన్నారు. వారితోపాటు చెన్నూరు మండలం అధ్యక్షులుగా ఉదయ్, మండల అధ్యక్షులుగా ప్రసన్న కుమార్ మీడియా ఇన్చార్జిలు, కార్యవర్గ సభ్యులుగా విలియం,ఇరగ య్య ,చంద్ర మల్లూరు జాసువాలను ఎన్నుకున్నారు

# జగన్ నిధులిస్తే...ఎమ్మెల్యే మాధవి భూమి పూజ చేశారు

**- నిధులు తెచ్చి శిలాపలకాలు వేసుకోవాలని హితవు - వైకాపా హయాంలోనే రూ.305 కోట్లు నిధులు మంజూరు - ఆ క్రెడిట్ అవినాష్ రెడ్డి,అంజద్ బాషా, సురేష్ లకే దక్కుతుంది - వంతెనలను సాధించిన ఘనత వైకాపాదే - కూటమి పై వైకాపా కార్పోరేటర్ల ధ్వజం**

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడపలో వివిధ అభివృద్ధి పనులకు రూ.305 కోట్ల నిధులు మంజూరు చేశారని వైకాపా కార్పొరేటర్లు అన్నారు.మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా కార్పొరేటర్లు సుబ్బరాయుడు, అజ్మతుల్లా, ఐస్ క్రీమ్ రవి, మహమ్మద్ షఫీ, శ్రీరంజన్ రెడ్డి, జిలాన్ లు మాట్లాడుతూ రవీంద్రనగర్ వాసుల ఇబ్బందులు గుర్తించి వంతెనల నిర్మాణానికి జగన్ హయాంలోనే నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. బుగ్గవంక వరద నీటి ఉధృతికి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.దాంతో బుగ్గవంక రక్షణ గోడ, అప్రోచ్ రోడ్ చేపట్టడం జరిగిందన్నారు. 2023 వంతెనల నిర్మాణానికి రూ.20 కోట్లు నిధులు శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. నిధులు మేము తెచ్చాం కాబట్టే టెంకాయ కొట్టామన్నారు. తండ్రి చనిపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులు చేపట్టలేకపోయారన్నారు. ఆ తరువాత ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అదే జీవోను కాపీ కొట్టి కాన్సల్ చేసి మరో జీవో తెచ్చుకున్నారని చెప్పారు. కానీ అవి మా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులేనని తెలిపారు. అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అయ్యామని వివరించారు.మీరు స్వంత నిధులు తెచ్చి అభివృద్ధి చెయ్యండి..ప్రజలు కూడా హర్షిస్తారు. జగన్ హయాంలో మంజూరైనా నిధులు తెచ్చామని చెప్పుకుంటే ప్రజలు అసహ్యించు కుంటున్నారు. తాము వేసిన శిలఫలకాలను తీసేసి మీరు వేసుకోవడం




కాదు.. దమ్ముంటే నిధులు తెచ్చి శిలాఫలకాలు వేసుకోవాలని సూచించారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి షాహిమిరియా వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారని,జగన్నన్న ప్రభుత్వంలోనే 400 జీవో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రొసీడింగ్స్ లోనే వైసీపీ హయాంలో మంజూరు చేసినట్లు పొందుపరిచారన్నారు. అప్పట్లో టెండర్లు పూర్తి కావడం, కాంట్రాక్టర్ తండ్రి మృతి కారణంగా పనులు చేపట్టలేకపోయారు. పనులు చేయలేదని ఒత్తిడి చెయ్యలేకపోయారు. ఆ పనులు రద్దు చేశారని ఎలా చెబుతారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ తో పని చేపించుకోలేక పోయింది కూటమి ప్రభుత్వం కాదా..అని నిలదీశారు. వైసీపీ హయాంలోనే నిధులు మంజూరు చేస్తే అదే జీవో ను మార్పు చేసి మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.ప్రజలను తప్పు దారి పట్టించడం సరికాదన్నారు. వంతె నలను సాధించిన ఘనత వైసిపిదేనని, ఆ క్రెడిట్ ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, మేయర్ సురేష్ బాబుకే దక్కుతుందన్నారు

# బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా శివశంకర్

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీకి చెందిన కోడి కూతల శివశంకర్ నియామకం పొందారు గత కొన్నేళ్లుగా పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు తనకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ లకు ధన్యవాదాలు తెలిపారు తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు ఎంతో బాధ్యతాయుతంగా సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు బద్వేల్ అభివృద్ధి కోసం బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని తెలిపారు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డికి సహకరించినందుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు అనంతరం సోమవారం బద్వేల్ టిడిపి కార్యాల యంలో రితేష్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపారు శివశంకర్ కు శాలువా కప్పి రితీష్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో పరశురాముడు,



పెంచలయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి అలంకారంతో వాసవి అమ్మవారి దర్శనం

**దసరా ఉత్సవాలలో బిందెసేవ, పంచామృతాభిషేకం**

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం 8వ రోజు వేడుకలు వైభవంగా జరిగాయి, ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో ప్రారంభమైన కార్య క్రమంలో భక్తులు పాల్గొన్నారు, ఉదయం అమ్మవారికి బిందె సేవ నిర్వహించగా, వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పంచామృతాభిషేకాలు ఘనంగా జరిగాయి, సాయంత్రం వాసవి మాత అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి మంత్రపుష్పం, దశ మంగళహారతులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు..






# ఘనంగా ప్రారంభమైన అవధూత అబ్బిరెడ్డి స్వామి దసరా ఉత్సవాలు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు**

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం క్రాస్ రోడ్డులో కడప - బద్వేలు ప్రధాన రహదారి ప్రక్కన వెలసిన అవధూత అబ్బిరెడ్డి స్వామి దసరా ఆరాధన మహోత్సవాలు సోమవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ దసరా ఉత్సవాలను ఐదు రోజులపాటు స్వామివారికి అభిషేకాలు అర్చనలు ధూప దీప నైవేద్యాలు మంగళ హారతులతో పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకుడు భీష్మాచార్యులు సునీల్ ఆచార్యులు సంపత్ కుమార్ శర్మ గార్ల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి ఏర్పాట్లు చేశారు సోమవారం నుండి స్వామివారికి మూలా నక్షత్ర యుక్తానా అఖండ దీపారాధన కార్యక్రమం తో మొదలవుతుందని మంగళవారం ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచనం నవగ్రహ పూజ కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని బుధవారం, గురువారం రెండు రోజులపాటు చండీ హెూమం మహా పూర్ణాహుతి కార్యక్రమం చివరగా మూడవ తేదీ శుక్రవారం నాడు ఉదయం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని మధ్యాహ్నాం అన్న ప్రసాద వితరణ అనంతరం సీనియర్ ఎడ్ల బండలాగుడు పోటీలు ఉంటాయని మొదటి బహుమతి 80 వేల రూపాయలు కడప డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి రెండవ బహుమతి 60 వేల రూపాయలు కీర్తిశేషులు సుబ్బనరసమ్మ పెద్ద పెంచలయ్య వారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎలక చర్ల నరసింహా మూడవ బహుమతి 40వేలు పోతిరెడ్డి



వెంకటసుబ్బారెడ్డి నాలుగవ బహుమతి 20వేలు పోతిరెడ్డి దశరథరామిరెడ్డి ఐదవ బహుమతి 15వేలు మట్లి ఈశ్వర్ రెడ్డి ఆరవ బహుమతి పదివేల రూపాయలు పొత్తపి నరసింహ లు ఎడ్ల పందాలలో గెలిచిన యజమానులకు బహుమతులను అందజేయనున్నారు రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసుల రెడ్డి 50,116 రూపాయలు అన్న తన వితరణకు విరాళం అందించారు అట్లూరు టిడిపి మండల యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి10,116 రూపాయలను విరాళం అందించారు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అబ్బిరెడ్డి స్వామి భక్తులు దసరా ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోతిరెడ్డి రెడ్డయ్యరెడ్డి ఏర్పాట్లు చేశారు

# సరస్వతి దేవి అలంకారంలో పెద్దమ్మతల్లి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రంథాలయ సమీపంలో కొలువై ఉన్న గ్రామ దేవత పెద్దమ్మ తల్లి ఆలయం లోఆశ్వీయుజ శుద్ధ సప్తమి సోమవారం దేవి శరన్నవరాత్రుల్లో పురస్కరించుకొని సరస్వతి దేవి అలంకారంలో పెద్దమ్మతల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకాలు విశేష పూజలు అనంతరం పట్టు వస్త్రాలతో గజ మాలతో ప్రత్యేక అలంకారాలలో అమ్మవారు కొలుతీరారు. పై పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# కన్యకా పరమేశ్వరీ సరస్వతీ దేవీ అలంకారంలో దర్శనం

## బిందె సేవలో పాల్గొన్న ఆర్యవైశ్య యువకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజున సోమవారం అమ్మవారు సరస్వతీదేవీ (బిందె సేవ) అలంకారం భక్తులను ఆకట్టుకున్నాయి . దువ్వూరు వాసవీ కన్యకా పరమేశ్వరిదేవీ ఆలయంలో ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు లక్ష్మీ నర సింహమూర్తిశర్మ ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే యువకులంతా కలిసి బిందె సేవా కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలో ప్రతి ఒక్కరు అమ్మవారికి కాయ, కర్పూరం చెల్లించుకున్నారు. సాయంత్రం సరస్వతి దేవి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో, ప్రతిమలతో ఆకట్టుకునేలా అలంక రించారు. ఆలయ ప్రాంగణాన్ని పచ్చని మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దడంతో భక్తులు తిలకించి పులకించిపోయారు. అమ్మవారిని దర్శించుకుని తమను కాపాడమంటూ శరణువేడారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదం అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆరవేటి సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య, వివి స్వామి, ఆరవేటి రవీంద్ర, ఉపాధ్యక్షులు యాదల్ల రామకృష్ణ, కార్యదర్శి దేవతి రాము, రవ్వ అశోక్ , ఆర్యవైశ్య సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవిమాత బిందెసేవ

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మూలా నక్షత్రం పురస్కరించుకుని వాసవిమాత బిందెసేవని ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వాసవిమాత బిందెను అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. అలాగే బిందెను పెట్టుకుని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అమ్మవారు, నరసింహ స్వామి, వినాయక స్వామి, కాంతారా వేషధారణ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక అలంకారంతో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తోటంశెట్టి చంద్రశేఖర్ వివరించారు.

# శ్రీ దుర్గా దేవి అలంకరణలో శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి మఠంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు మఠాధిపతులు శ్రీ శ్రీశ్రీ వీర శివ కుమారస్వామి వారి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నట్లు కార్య నిర్వహణ అధికారి బివి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమ ఉభయ దాతలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో అలరించిన బిందెసేవ మహోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాల నిర్వహణలో ప్రసిద్ధికాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో సోమవారం ఎనిమిదవ రోజు మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి అమ్మవారికి బిందెసేవ మహోత్సవం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం, శాస్త్రి నగర్ లోన్ రుణ విమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయం, తదితర దసరా ఉత్సవాలు నిర్వహించే ఆలయాలలో అమ్మవారికి బిందెసేవ మహోత్సవం నిర్వహించి, ఆలయ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పాల్గొని కాయా కర్పూరం సమర్పించి సేవించారు.

### అమ్మవారిశాలలో




దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల నందు వాసవాంబకు సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం శ్రీ సరస్వతి హెూమము, శ్రీ రుద్ర హెూమము, శ్రీ మృత్యుంజయ హెూమము, శ్రీ రుద్ర యంత్రార్చన దేవతా హెూమము, శ్రీ ధన్వంతరి హెూమము, శ్రీ వాసవీ మాత మూల మంత్ర నిత్య హెూమం, ధన్వంతరి యంత్రార్చన, బిందెసేవ గ్రామోత్సవం, దరాత్రి స్వర్ణ చత్రమేరువుకు అర్చన, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి వాసవీమాతకు సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు.

### లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో




స్థానిక పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు అమ్మవారికి సరస్వతీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ సరస్వతీ లఘు రుద్ర హెూమము, సాయంత్రం ఏకలింగతో భద్ర మండల యంత్రారాధన, రాత్రి లలితాదేవికి సరస్వతీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో


స్థానిక శాస్త్రి నగర్ లోని రుణవిమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎనిమిదవ రోజు సోమవారం సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం దీక్షా హెూమా పూర్వక శ్రీ సరస్వతి హెూమ, శ్రీ రుద్ర హెూమ లఘు పూర్ణాహుతి, రాత్రి శ్రీ దుర్గా యంత్రార్చన నిర్వహించారు. అదేవిధంగా ఉదయం బిందె సేవ నిర్వహించారు. రాత్రి అమ్మవారికి సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### రామలింగేశ్వర స్వామి ఆలయంలో

స్థానిక రామేశ్వరం లో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్టితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో యజ నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం అమ్మవారికి సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ఉదయం స్వామి మరియు అమ్మవారికి పంచామృతాభిషేకము కార్యక్రమములు ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు.

### అగస్త్యేశ్వరాలయంలో

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సరస్వతి దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రాత్రి బాలత్రిపుర సుందరీ దేవి మూలమంత్ర హెూమం నిర్వహించారు. అదేవిధంగా భక్తుల సందర్శనార్థం సరస్వతి దేవి అలంకారం నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



బద్వేల్ శ్రీ సమేత వీరభద్ర దేవస్థానం సన్నిధిలో గుడి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ భద్రకాళిసమేత వీరభద్ర స్వామి అలంకారములు దర్శనమిచ్చారు


# నగరవణాన్ని సుందరీకరణ చేస్తాం

## టిడిపి ఇన్‌చ్చార్జ్ రితీశ్ రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల పరిధిలోని సెంచరీ ప్యానెల్ లిమిటెడ్ కంపెనీ సమీపంలో ఉన్న నగరవణాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రితీశ్ రెడ్డి, డిఎఫ్ఓ వినిత్ కుమార్, ఆర్డీవో చంద్ర మోహన్ లతో కలసి నగరవనం పెండింగ్ పనులను పరిశీలించారు.. నగరవణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే ప్రణాళికలను అధికారులు రితీశ్ రెడ్డికి వివరించారు. అతి త్వరలో అత్యంత వైభవంగా ఈ నగరవణాన్ని తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. వారితోపాటు తాసిల్దార్, అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** విచక్షణ జ్ఞానాన్ని, వివేచనాశక్తిని, జ్ఞాపకశక్తిని, కల్పనా నైపుణ్యాన్ని, ధారణ శక్తిని ప్రసాదించే కరుణామయి సరస్వతీ దేవి అని అమ్మవారి శాల ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ పేర్కొన్నారు. నవరాత్రులను పురస్కరించుకుని జరుగుతున్నటువంటి విశేష పూజలో భాగంగా అమ్మవారి అలంకారాల ప్రస్థానాన్ని గురించి భక్తులకు తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు సాయంకాల సమయాన సరస్వతి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించగా, అలంకరణను ఆస్వాదిస్తూ భక్తజనం పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

# సరస్వతి దేవి అలంకరణలో పార్వతి అమ్మవారు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం శ్రీ పార్వతి అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభ యదారులైన కృష్ణా నాయక్ పొలతల ఆలయ కార్య నిర్వహణ అధికారి వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనాలు అమ్మవారి పసుపు కుంకుమ ఇంత ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఉభయ దారులుగా శ్రీసరస్వతి దేవికి పూజలు చేయడం చాల సంతోషంగా ఉందని, శ్రీ సరస్వతి దేవి అనుగ్రహం ప్రజలందరికి కలగాలని కోరుకుంటూ, దాతలు, ఉభయ దారులు, భక్తులు సహకారంతో భవిష్యత్తులో పొలతల నందు దసరా నవరాత్రులు మరింత ఘనంగా చేస్తామని చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ, భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే దసరా నాటికీ దేవస్థానము మరింత అభివృది చేస్తామని చెప్పడం జరిగింది. ఈ పూజా కార్యక్రమములో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వేంపల్లె అమ్మవారిశాలలో చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

## అధిక బస్సు టికెట్ రేట్లు వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దసరా పండుగ సీజన్ ను ఆసరాగా చేసుకుని ప్రజల వద్ద నుండి అధిక టికెట్ రేట్లు పెంచి వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.సోమవారం నాడు కడప కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అధికారులు కు డి వై ఎఫ్ ఐ అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దసరా సీజన్లో ప్రజలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఎక్కాలంటే భయపడుతున్నారు అన్నారు.పండుగ పేరుతో ప్రజలను అధిక టికెట్ రేట్లతో నిలువు దోపిడి చేస్తున్నారు అన్నారు.జిల్లా లోని ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు సాధారణ రోజులలో ఒక ధర,పండుగ సీజన్ లలో ఒక ధర ను పెట్టీ డిమాండ్ ను పట్టి బస్సు టికెట్ ధరలను అమాంతంగా పెంచి ప్రజల వద్ద అధిక టికెట్ ధరలు పెట్టీ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.రెండు వేల రూపాయల నుండి ఐదు వేల వరకు టికెట్ ధరలు పెడుతున్నారని అన్నారు.ముఖ్యంగా జిల్లా లో బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్,విజయవాడ లకు ప్రజలు ఎక్కువ ప్రయాణాలు సాగిస్తుంటారని అన్నారు.ఈ పండుగ పూట సాధారణ మధ్యతరగతి కుటుంబం బస్సు ప్రయాణం చేయాలంటే వేళల్లో డబ్బులు పెట్టీ సొంత ఊర్లకు రావాల్సి వస్తుందని అన్నారు.బహిరంగంగా ప్రైవేటు ట్రావెల్స్ ఆన్లైన్ లో డబ్బులు ఎక్కువ చూపెట్టి వసూలు చేస్తున్నా రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.అలాగే సుదూర ప్రాంతాలకు బస్సులు లో ఇద్దరు డ్రైవర్లు ఉండాలని కానీ సింగిల్ డ్రైవర్ నే సర్వీసు రూటుకు పంపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు.గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.రవాణా శాఖ అధికారులు రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని అన్నారు.పండుగ సీజన్ లో అధిక టికెట్ రేట్లు పెంచి వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటి పై తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రాహుల్ గాంధీని అంతం చేస్తామన్న బిజెపి నేతకు దండన



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై భారత దేశ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్న రహస్యాన్ని ఛేదించిన లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అంతమొందిస్తామని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి ప్రింట్ మహదేవ్ ఒక టీవీ న్యూస్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో హెచ్చరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు. కేవలం భారత రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి నా రాహుల్ గాంధీని చంపుతామన్న హెచ్చరిక భారతీయ జనతా పార్టీ హత్యా రాజకీయాలకు పరాకాష్టగా తెలిపారు. 2014 వ సంవత్సరం నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ ఓట్ల అపహరణకు సంబంధించిన కుంభకోణం బయట పెట్టడం వల్లే ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని ప్రభుత్వం, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెరవెనుక ఉండి సదరు బిజెపి నేతలతో ప్రాణాంతక హెచ్చరింపులకు దిగారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రాణానికి ముప్పు వాటిల్లితే దేశ ప్రజలు ఆయనకు రక్షణగా ఉంటారని హెచ్చరించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జనతా పార్టీకి హత్యలు, అల్లకల్లోలాలు, మానభంగాలు కొత్తవేమి కాదని దుయ్యబట్టారు. కేవలం వ్యక్తిగత కక్ష తో రాహుల్ గాంధీ పై దొంగ ఓట్లతో దొంగ ప్రభుత్వాలు నడుపుతున్న భారతీయ జనతా పార్టీ రౌడీయిజానికి దిగిందన్నారు. ఒక టీవీ ఛానల్ లో సదరు బిజెపి అధికార ప్రతినిధి బహిరంగంగా రాహుల్ గాంధీని తుపాకీతో కాల్చి చంపుతామని హెచ్చరించడం అత్యంత పాశవిక మని ఆరోపించారు. దేశంలో ఎక్కడా శాంతిభద్రతలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

## దోమ కాటు - ఆరోగ్యానికి చేటు

### జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్ బ్రాహ్మణపల్లె రోడ్డులో జరుగుతున్న ఫీవర్ సర్వే, లార్వా సర్వే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ఆరోగ్య కార్యకర్తలను కలుసుకుని, ప్రజల్లో జ్వరాలు ఉన్నాయా అనే విషయంపై విచారణ జరిపి వివరాలు తెలుసుకున్నారు.శ్రీమతి. మనోరమ మాట్లాడుతూ దోమ కాటు ఆరోగ్యానికి తీవ్ర చేటు కలిగిస్తుంది. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో మరియు పరిసరాల్లో శుభ్రత పాటించి, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని, అలాగే, ఆరోగ్య సిబ్బందికి ప్రజల్లో అవగాహన పెంచి, దోమల వృద్ధిని నివారించేందుకు కృషి చేయాలని శ్రీమతి.మనోరమ అన్నారు. జిల్లా ఉప ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖజా మొద్దీన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలని డాక్టర్ ఖాజా మొద్దీన్ అన్నారు ఈ కార్యక్రమములో ఎపిమియా లాజిస్ట్ ఖాజామోద్దీన్ సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, సౌభాగ్య, ప్రశాంతి ఆశా కార్యకర్త మహాలక్ష్మి పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయవద్దు

### నగరపాలక సంస్థ వైద్యాధికారి రమేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సమస్త పరిధిలోని అన్ని డివిజన్లలో క్లాప్ ఆటోలు ప్రతి రోజు ఇంటి నుండి తప్పకుండా చెత్తను సేకరించాలని నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు, సోమవారం నగరంలోని 46 వ డివిజన్ అక్కయపల్లి నబి కోట ప్రాంతాలలో పర్యటించి క్లాప్ ఆటోలో సక్రమంగా ఇంటి వద్దకు వచ్చి చెత్తను సేకరిస్తున్నారా లేదా అన్న విషయంపై స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు, ఆయా ప్రాంతాలకు సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్లకు ప్రతి ఇంటి నుండి చెత్తను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, . చెత్త రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్లాప్ ఆటోలు నడిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపాలని డ్రైవర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ సిఎం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులు భర్తీలో అక్రమాల పై విజిలెన్స్ విచారణ కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థి యువజన ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆందోళన



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా విద్యార్థి యువజన ప్రజా సంఘాల జెఏసి నాయకులు మాట్లాడుతూ..ఉమ్మడి కడప జిల్లా లో ఆర్ సిఎం ఎయిడెడ్ యాజమాన్యం విద్యాసంవత్సరం 2024-25లో ఎయిడెడ్ పోస్టు నియమాకాలు జరిగాయిని, విద్యార్థులు లేని పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయించుకొని విద్యాశాఖ అధికారులు ఇచ్చిన నియామకాల్లో ఒక్కచోట విధులు నిర్వహించాల్సి ఉండగా మరోచోట డయాసిస్ యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు విధులు నిర్వహిస్తున్నారని అలాగే హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోనికి మతమార్పిడి చేసి బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి ఎయిడెడ్ ఉపాధ్యాయులుగా నియమించారన్నారు. ఆర్.సి.యంలో కొనసాగుతున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ జాన్సన్ చెట్టూర్,డయాసిస్ కోశాధికారి ఫాస్టర్ సంబటూరు సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బాలరాజు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబులు కలిసి గతంలో ప్రస్తుతం పని చేస్తున్న విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, గత డీఈవోలు అనురాధ మీనాక్షిలు,అప్పటి డిఈఓ సిబ్బంది ప్రస్తుతం సర్వ శిక్ష సిబ్బందిగా పనిచేస్తున్నారని, కోట్లాది రూపాయలుకు అక్రమాలకు పాల్పడ్డాన్నారు. కావున ఆర్.సి.యం ఎయిడెడ్ పోస్టుల అక్రమాల విషయం పై విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం డిఆర్ఓ విశ్వాశ్వర నాయుడు కు వినతి పత్రం ఇచ్చారు.

## స్మార్ట్ రైస్ కార్డుతో మెరుగైన రేషన్ సరఫరా

### - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్మార్ట్ రైస్ కార్డులతో లబ్ధిదారులకు మెరుగైన రేషన్ సరఫరా చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బిడాలమిట్టలోని రేషన్ దుకాణం-2 వద్ద లబ్ధిదారులకు రైస్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక బియ్యం పక్కదారి పట్టకుండా, నివారించడమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే క్యూఆర్ కోడ్ వంటి ప్రత్యేకతల ద్వారా రాష్ట్రంలో ఎక్కడనుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించినట్లు వెల్లడించారు.కార్యక్రమంలో టిడిపి మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు డక్కారమేష్, ఫరూక్, అబ్దుల్లా పాల్గొన్నారు.



## ఘనంగా బిందె సేవ ఊరేగింపు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా దసరా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నట్లు. అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వాసవి మాత బిందెను ఆర్యవైశ్య యువకులు తల మీద ఉంచుకుని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అలాగే సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం భాగ్యం కలిగింది. అలాగే రాత్రి సహస్త్ర లింగార్చన దీపాలను వెలిగించారు. మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుంకు సురేష్ బాబు , కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు యాదాళ్ళ వెంకటసుబ్బయ్య, తదితరులు ఆర్యవైశ్య భక్తులు ఉన్నారు.

## డివిజనల్ లెవెల్ ఎస్సీ, ఎస్టీ మానిటర్ రింగ్ కమిటీ సమావేశం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రెవెన్యూ డివిజనల్ అధికారి అధికారి కార్యాలయం బద్వేల్ నందు రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్ అధ్యక్షతన సోమవారం డివిజనల్ లెవెల్ ఎస్సీ, ఎస్టీ మానిటర్ రింగ్ కమిటీ మీటింగ్ నిర్వ హించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా తో పాటు డివిజన్లోని పలుశాఖల అధికారులు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగ ఉద్యోగుల కార్మికుల సమస్యలను పట్టించుకోండి

### ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల దీర్ఘ కాలిక సమస్యలను పరిస్కరించాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీరాష్ట్ర అధ్యక్షుడు డి సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ సమావేశం ఆర్టీపీపీ లో నిర్వహించారు.ఈ సందర్భముగా సుదర్శన్ రెడ్డి వెన్నపూస సుబ్బిరెడ్డి లు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అనేకమార్లు ఎపి జెన్ కో యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి స్పందన లేదన్నారు. కార్మికుల సమస్యల మీద విద్యుత్ మంత్రి ని కలిసి విన్నవించినా ఫలితం లేదన్నారు.కాంట్రాక్టు కార్మికులకు డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని ఏళ్ళ తరబడి కోరుతున్న పరిస్కరించలేద్దన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పెర్మనెంట్ చేస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇవ్వడము తప్ప అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్స్ ను పట్టించుకోవడము లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో జరగాల్సిన వేతన సవరణ 16 మాసాలు ఆలస్యముగా 2023 ఆగష్టులో వేతన సవరణ చేశి 16మాసాల అరియర్స్‌ను ఇవ్వలేదన్నారు .విద్యుత్ యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికుల విషయములో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని అరియర్స్ విషయములో ఉద్యోగుల విషయములో ఒకలా కాంట్రాక్టు కార్మికుల విషయములో ఒకలా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వేతన సవరణ 2022 ఏప్రిల్ నుండి వర్తింప చేసి పెర్మనెంట్ ఉద్యోగులకు విడతల వారీగా పిఆర్సి అరియర్స్ బకాయిలు చెల్లించారని కాని తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికులకు అరియర్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు .అరియర్స్ ఇవ్వకపోకడము వలన ఒక్కో కార్మికుడు సుమారు ఒక లక్ష రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా అరియర్స్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు .ఈ విషయములో ప్రస్తుత ప్రభుత్వము న్యాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హరి ఓబుల రెడ్డి, శేఖర్, వెంకటస్వామి, కొండారెడ్డి అబ్దుల్ హమీద్ గంగయ్య నాగేంద్ర పుల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# బి కోడూరు మండల మహిళా సమాఖ్య నందు 18వ వార్షిక మహాసభ

**బద్వేల్ (బి కోడూరు), మేజర్‌న్యూస్ :** బి కోడూరు మండలం మండల సమైక్య భవనం నందు సోమవారం ఏపీఎం సంజీవరాజు ఆధ్వర్యంలో 18వ వార్షిక మహాసభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంఈఓ సునీల్ కుమార్. శ్రీనిధి ఏపీఎం నరసింహులు. ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్. అనిల్ కుమార్ హాజరై ఈ సందర్భంగా ఏపీఎం సంజీవ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామ సమైక్యలో మహాసభలు నిర్వహించి. అక్కడ ఎన్నుకోబడిన అధ్యక్షురాలు ను కార్యదర్శి ని. కోశాధికారిని. మండల సమైక్యలో హాజరు పరిచి ఇక్కడ మండల సమైక్య నందు అధ్యక్షురాలను కార్యదర్శిని కోశాధికారిని ఎన్నుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి సంఘం కూడా ప్రతి నెలలో మీటింగ్ జరుపుకోవాలి. ప్రతి నెలలో కూడా గ్రామ సంఘం మీటింగు నిర్వహించాలి. గ్రామ సంఘం మీటింగ్ నిర్వహించిన తర్వాత మండల సమైక్య మీటింగు నిర్వహించాలి. ఈ పై మీటింగులు ప్రతి నెలలో కచ్చితంగా జరగాలని ఆయన అన్నారు. అదేవిధంగా శ్రీనిధి ఏపీఎం మాట్లాడుతూ ప్రతి సంఘం కూడా శ్రీనిధి డిపాజిట్ చేసుకోవాలి. పొదుపులు కట్టుకోవాలి. పొదుపులు కట్టుకున్న తర్వాత శ్రీనిధి లోను కావాలంటే. ఒక గ్రూపులో ఐదు లక్షల వరకు లోను ఇస్తారు. ఒక సభ్యురాలికి 50,000 లోను ఇస్తారు. అన్ని బ్యాంకులు కన్నా తక్కువ వడ్డీతో 92 పైసలతో వడ్డీ అతి తక్కువ వడ్డీ కాబట్టి. అందరూ కూడా శ్రీనిధి లోను వినియోగించుకోవాలని అన్నారు. ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ వెలుగు డిపార్ట్మెంట్ కు తెలియజేయడమేమనగా ప్రతి ఒక్కరు కూడా డాక్యుమెంటు ఇంటి దగ్గర తయారు చేసుకుని. సంతకాలు బ్యాంకు దగ్గర పెట్టి




పెట్టించుకుంటే బ్యాంకుకు వచ్చిన తర్వాత లేటు కాకుండా తొందరగా సభ్యులు ఇంటికి పోతారు. లేకుంటే వాళ్లకు లేట్ అవుతుంది. అన్నానికి ఇబ్బంది పడతారు కాబట్టి దయవుంచి అందరూ కూడా వచ్చిన సభ్యులను తొందరగా ఇంటికి పంపించే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఎంఈఓ సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళలందరూ కూడా తమ పిల్లలను స్కూళ్లకు తప్పకుండా పంపించాలి. ప్రైవేటు స్కూళ్లకు కాకుండా గవర్నమెంట్ స్కూల్లో చదివించడం ఎంతో ఉత్తమం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంజీవరాజు. మండల సమైక్య అధ్యక్షురాలు. కార్యదర్శి. కోశాధికారి. సీసీలు. జిలాని. పీటర్. రత్నమ్మ. అకౌంటెంట్ నరసయ్య. నరసింహులు. వివో ఏలు. 20 వివో ల అధ్యక్షురాళ్ళు. కార్యదర్శులు కోశాధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# ణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలి

### 1439 మందికి 23 కోట్లు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు – వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు పోలు రామమోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు వడ్డీలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని దువ్వూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారము స్థానిక సహకార సొసైటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహకార సొసైటీ అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా1439 మంది సభ్యులకు 23 కోట్ల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న రైతులందరూ సకాలంలో వడ్డీలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరలో కొత్త రుణాలు కూడా మంజూరు చేస్తామని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సొసైటీని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అధ్యక్షులు రామమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బోధనపు శివ శంకర్ ,మార్తల వెంకటేశ్వర రెడ్డి , డిసిసి బ్యాంక్ మేనేజర్ ఎన్.శ్రీనివాసుల రెడ్డి , సూపర్వైజర్



పి.విజయలక్ష్మి, సొసైటీ సీఈవో జి. రామ మోహన్ , టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా , బందే ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీపై ప్రత్యేక చొరవతో సమస్యలు అధిగమిస్తాం


### టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రత్యేక చొరవ అధిగమిస్తాని టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. సోమవారం దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హజరై మాట్లాడారు. వేంపల్లె పంచాయతీలో ఆయా ప్రాంతాల్లోని పారిశుధ్య, మురికి కాల్వల దుస్థితిని ఇఓ నాగభూషణం రెడ్డికీ తగిన సలహాలు సూచనలు చేశారు. నెలకొని ఉన్న ఆయా సమస్యలపై దృష్టి సారించి, సమస్యలు అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కూటమి పాలనలో వేంపల్లె పంచాయతీ పరిశుభ్రతకీ ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రాలకు భద్రత కల్పించాలి

### టిడిపి ఇంఛార్జి బిటెక్ రవికి వినతిపత్రం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్ఎంపి వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలకు భద్రత కల్పించాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ కోరారు. సోమవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలపై అధికారుల ఒత్తిడి లేకుండా ప్రభుత్వం ద్వారా గుర్తింపు సర్టిఫికేట్ వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. దీనికి స్పందించిన బిటెక్ రవి ఈ విషయంపై న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షుడు నాగార్జున, ఉపాధ్యక్షుడు కరిముల్లా, రాజారాం, మస్తాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ఎస్ఎస్ మార్ట్ ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పెద్దమ్మ ఆలయం సమీపంలో నిర్వాహకులు వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన ఎస్ఎస్ మార్ట్ ను సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారన. ఈ సందర్భంగా ఆయన స్థానిక వైఎంఆర్ కాలనీలోని పెద్దమ్మ ఆలయం సమీపంలో ఎస్ఎస్ మార్ట్ పేరుతో సూపర్ మార్కెట్ రీతిలో ఏర్పాటు చేయడం వైఎంఆర్ కాలనీ వాసులకు, సమీప ప్రాంతాల ప్రజలకు శుభపరిణామమన్నారు. అనంతరం మార్ట్ లోపల సరుకులను, వాతావరణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వాహకులు వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైఎంఆర్ కాలనీ వాసులు నిత్యావసర సరుకుల కోసం రిలయన్స్ మార్ట్, కూరగాయల మార్కెట్, డి మార్ట్ వంటి ప్రదేశాలకు వెళ్లనవసరం లేకుండా వైఎంఆర్ కాలనీ పెద్దమ్మ ఆలయం సమీపంలోనే అన్ని రకాల నాణ్యమైన నిత్యావసర సరుకులు సరసమైన ధరలకు అందిస్తున్నామని వివరించారు. వైఎంఆర్ కాలనీతో పాటు పట్టణ ప్రజలందరికీ కూడా ఈ మార్ట్ అందుబాటులో వుంటుందని, ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాలా ప్రజలు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భాకరాపురంలో మద్యం పట్టివేత

### అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు – ఏఎస్ఐ విజయలక్ష్మి



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని భాకరాపురం గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న సమాచారం ఆధారంగా, సీఐ రోషన్ ఆదేశాలతో ఏఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు, ఈ దాడిలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 18 అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు..


# సంఘ బలోపేతానికి కృషి చేస్తాం

## కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** నాయీ బ్రహ్మణ సేవా సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అధ్యక్షుడు వి.వెంకటరత్నం అన్నారు. సోమవారం స్థానిక త్యాగరాజ స్వామి ఆలయంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షుడు వి.వెంకటరత్నం మాట్లాడుతూ తనపై నమ్మకం, అభిమానంతో మూడోసారి పదవి బాధ్యతలు అప్పగించడం చాలా ఆనందంగా ఉందన్నారు. నాయీ బ్రహ్మణులకు సంబంధించిన సమస్యలు, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు. అలాగే తనకు మూడోసారి అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డా. టి.సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు పీరయ్య, ఆది నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి గండికోట వెంకటశివ, కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శి గంగాధర్, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడుపల్లి ఆలయ చైర్మన్‌గా వీరనారాయణ యాదవ్ ప్రమాణ స్వీకారం



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి సన్నిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా పెరుగు వీరనారాయణ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు10మందితో కూడిన పాలకవర్గ సభ్యులతోనూ కార్యనిర్వహణాధికారి శంకర్ బాలాజీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. వారికి ఆలయ ఈవో శంకర్ బాలాజీ శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం వీరనారాయణ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో ఈరోజు ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి శాయాశక్తుల కష్టపడతానని తెలిపారు. వీరభద్ర స్వామిని దర్శించుకొనుటకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారని వారికి స్నానాలు చేయుటకు ఇబ్బందిగా ఉందని వారి సౌకర్యార్థం మరుగు దొడ్లు, స్నానపు గదులు నిర్మించేవిధం ప్రభుత్వం ద్వారా సహాయ సహకారలు అందించాలని, వీధులలో రాత్రి మబ్బు లేకుండా ఉండే విధంగా పేట్ లైట్స్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే ను కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ దేవాలయం అభివృద్ధి కొరకు అన్ని విధాల నా సహకారం ఉంటుందని తెలిపారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి శంకర్ బాలాజీ ఆలయాల అభివృద్ధిలో మంచి అనుభవం కలవారని బ్రాహ్మగారిమఠంను మంచి అభివృద్ధి చేశారని, అలాగే అల్లాడుపల్లిని కూడా చైర్మన్ తో కలసి అభివృద్ధి చేస్తారనే నమ్మకం నాకుందన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ డి. గురివిరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పల్లవోలు సుధాకర్ రెడ్డి,వేమారెడ్డి, కృష్ణా రెడ్డి, వై. వెంకట సుబ్బారెడ్డి, మునిశేఖర్ రెడ్డి, మిల్లు శ్రీను,మేకల బాబు, మైదుకూరు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఏ.పి రవీంద్రా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధికి నూతన కమిటీ ఎన్నిక

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ శాఖా గ్రంథాలయం అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకోవడం జరిగింది. గ్రంథాలయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ఎన్నికను నిర్వహించడం జరిగిందని ఆ శాఖ రికార్డ్ అసిస్టెంట్ జి .మనోహర్ రావుతెలిపారు. అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడు గా జె. లక్షుమయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్. రామ కృష్ణ, ఇ. చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టి. రామమోహన్, కోశాధికారిగా పి. ఓబన్న, సభ్యులుగా రాజా, ఎన్. రామిరెడ్డి, బిపి సుబ్బారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

# యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా - విద్యా అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రగతి

## ప్రపంచ బ్యాంక్ “ఆంధ్రప్రదేశ్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రోగ్రామ్”కు ప్రశంసలు

## ఇండియా చిల్డ్రన్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ







**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ఇస్త్రా లో జరిగిన ఆల్ ఇండియా చిల్డ్రన్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమనికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యూఎస్ఓ నిర్వహించిన 62వ ఆల్ ఇండియా చిల్డ్రన్ ఫెస్టివల్ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి సభ్యులు భూమిరెడ్డిరామగోపాల్ రెడ్డి విద్యార్థులకు అభినందనలుతెలియజేశారు. నాలుగు రోజులపాటు సాగిన ఈ మహొత్సవంలో దేశం నలుమూలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. “దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పులివెందులకు తరలివచ్చిన చిన్నారులందరికీ, వారి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు నాహృదయపూర్వక అభినందనలు. నాలుగు రోజులు పాటు జరిగిన ఈ ఉత్సవంలో మీ ప్రతిభను, నైపుణ్యాలను ప్రదర్శించిన తీరు అద్భుతం.ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థుల మధ్య జరిగిన సాంస్కృతిక పోటీలు, చర్చలు మన దేశ సమైక్యతను, భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించాయి.”ఈ మహొత్సవంలో విద్యార్థులు విభిన్న రంగాలలో ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా ఆంగ్లం, హిందీ వక్తృత్వ పోటీలు,జానపద నృత్యాలు, ఆంగ్ల నాటికలు,చిత్రలేఖనం (పెయింటింగ్స్),క్రియేటివ్ వేషధారణలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, విద్యలో విప్లవాత్మక మార్పులపై చర్చలు ఈ పోటీల ద్వారా విద్యార్థులు తమలోని సృజనాత్మకత, నాయకత్వం, సంభాషణా నైపుణ్యాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దూరదృష్టి కలిగిన నాయకత్వంలో అనేక విద్యా సంస్కరణలు చేపట్టబడ్డాయి. వ్యక్తిగత అనుకూల అభ్యాస విధానం పర్సనాలజీడ్, అడాప్టివ్ లర్నింగ్ సిస్టం, ప్రారంభించి కేవలం 17 నెలల్లోనే విద్యార్థుల అభ్యాస సామర్థ్యం 2.25 రెట్లు పెరిగింది.రాష్ట్రంలో 9,000 మోడల్ పాఠశాలలు స్థాపించబడ్డాయి. పర్ఫామెన్స్ అసెస్మెంట్ ఫర్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల నైపుణ్యాల పెంపు కోసం కొత్త పద్ధతులను అమలు చేస్తున్నాం మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రులు - విద్యార్థుల అభిప్రాయాలను పంచుకునే వేదిక ఏర్పడింది. విద్యలో నైతిక విలువలను పెంపొందించడానికి ఆధ్యాత్మికంగా ప్రసిద్ధులైన వ్యక్తులను నియమించారు. నోబెల్ బహుమతి గ్రహీత , చికాగో విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ మైఖేల్ క్రేమర్ ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్కరణలను ప్రశంసించారు. “అందరికీ నాణ్యమైన విద్య” లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. 1950లో ప్రారంభమైన యూ ఎస్ ఓ సంస్థ కేవలం పాఠ్యపుస్తకాల విద్యకే పరిమితం కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు సృజనాత్మకత వంటి అంశాలను పెంచడానికి 75 ఏళ్లుగా నిరంతరం కృషి చేయడం ప్రశంసనీయం.” “ప్రతి రెండేళ్లకు ఒకసారి ఇలాంటి ‘ఆల్ ఇండియా ఫెస్టివల్’ ను నిర్వహించడం ద్వారా, పిల్లలకు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించే ఒక అద్భుతమైన వేదికను యూఎస్ఓ కల్పిస్తోంది.” విద్యార్థులు ఈ రోజుల్లో గెలుపు ఓటముల గురించి మాత్రమే ఆలోచించకుండా, ఇక్కడి నుంచి పొందిన అనుభవాన్ని, స్నేహాన్ని, కొత్త పరిజ్ఞానాన్ని మీతో పాటు తీసుకువెళ్లాలి.” “ప్రస్తుత సమాజంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, విప్లవాత్మక మార్పులు చాలా వేగంగా వస్తున్నాయి. వాటికి అనుగుణంగా మీరు మీ శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి, చుట్టూ ఉన్న విషయాలపై అవగాహనపెంచుకోవాలి.”మీరు చదువుతో పాటు, మీలో ఉన్న క్రియేటివిటీని, కళా నైపుణ్యాలను కూడా పెంచుకోవాలి. అప్పుడే మీరు రేపటి ఉత్తమ పౌరులుగా ఎదగగలుగుతారు.” మన పులివెందులలో ఇంత పెద్ద జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించిన యూఎస్ఓ జాతీయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. రాష్టంలోని పిల్లలకు ఇది ఒక గొప్ప స్ఫూర్తిని అందించింది.” విద్యార్థులు దేశ భవిష్యత్తు అని, విద్యతో పాటు సంస్కృతి, విలువలు, క్రమశిక్షణలోను ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చివరగా, విజేతలకు బహుమతులు అందజేస్తూ, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. “విద్యార్థుల్లో నాణ్యమైన విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవడం ద్వారా మంచి సమాజం నిర్మించని ఆయన తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్ స్వప్నాన్ని సాకారం చేసేందుకు మన మందరం కలసి ముందుకు నడవాలి” అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శశిభూషణ్ రెడ్డి , యూఎస్ఓ సెక్రటరీ జనరల్ మీనా జైన్, వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ బూమ్రా, త్యాగరాజన్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి భాను ప్రకాష్ మరియు యూ ఎస్ ఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డుకాలనీల లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోపవరం పంచాయతీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన రేషన్ సరుకుల స్మార్ట్ కార్డులను మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి లబ్ధిదారులకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, డైరెక్టర్ శ్రీనివాస్ ఆచారి మాజీ సర్పంచ్ అల్లాబకాష్ పీరా జమాల్ అల్తాప్ డీలర్ కాలే శంకర్ దానియేలు ఇనాయ్యతుల్లా రామాంజనేయులు లక్ష్మిరెడ్డి మల్లెల భాస్కర్ డీలర్ సుబ్బారెడ్డి ఈశ్వరరెడ్డి సునీల్ కొండయ్య వెంకటరాముడు శేఖర్ ఓబుళరెడ్డి అంజి పుల్లయ్య నాగరాజు ఆచారి డీలర్ శ్రీను గంగా సుధాకర్ యాదవ్ రామయ్య ఓబుళరెడ్డి సిమెంట్ చంద్ర మరియు పంచాయితీ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బిందు సేవ సరస్వతి దేవి అలంకారం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్యం పూజలు చేస్తూ దసరా పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. 8వ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవంలో భాగంగా మహిళలందరూ సంతోషంతో భక్తిశ్రద్ధలతో మహిళా కోలాట కార్యక్రమాన్ని వైయస్సార్ సర్కిల్ నుండి అంగరంగ వైభవంగా వేసుకుంటూ గ్రామ పురవీధుల గుండా నృత్యం చేస్తూ వీనులు విందుగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బద్వేలులోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో తోట ఉత్సవం



బద్వేల్ శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో 8వ రోజు ఐశ్వర్య లక్ష్మి అలంకారంలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.

# కడపలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నెలలోపు వర్గీకరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ ఆగస్టు 3న కుప్పం నుంచి మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సోమవారం కడపకు చేరేంది. స్థానిక ఎస్సీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కడప గెస్ట్ హౌస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. బ్రిటిష్ వాళ్ళ మాదిరిగా విభజించు పాలించు అనే సూత్రాన్ని ముఖ్యమంత్రి పాటిస్తున్నారని ధ్వజమెత్తారు. శాసనసభలో, శాసనమండలిలో సామాజిక న్యాయం గురించి గొప్ప విప్లవకారుడు లాగా ముఖ్యమంత్రి ప్రసంగించారన్నారు. మాల మాదిగలను విభజించడం, పల్లెల్లో చిచ్చు పెట్టడం,సామాజిక న్యాయం అవుతుందా..? అని ప్రశ్నించారు. ఎప్పుడూ రోడ్లపైకి రాని దళితులు నేడు రోడ్లపైకి వచ్చారని, దళితులు కన్నీళ్ళతో, కష్టాలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎస్సీలు ఉన్నారని, వారిలో 800 ఉప కులాలు ఉన్నాయని తెలిపారు. ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని 86 ఉప కులాలు ఎస్సీల్లో ఉన్నారని పేర్కొన్నారు. కూటమి పాలనలో దళితులు సంతోషంగా లేరన్నారు. ఎస్సీలందరూ ఐక్యంగా ఉండాలని, ఐకమత్యంతో అధికారం దక్కుతుందన్నారు. అధికారం ఉంటే ఆర్థికంగా ఎదగొచ్చని తెలిపారు. సుప్రీం కోర్ట్ ఇచ్చింది ఆర్డర్ కాదని, డైరెక్షన్ ఇచ్చిందని, దాన్ని అడ్డం వేసుకుని దళితులను విభజించడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్ర శాసనసభకు ఆ అధికారం లేదన్నారు. ఒక్క పార్లమెంటుకు మాత్రమే ఆ అధికారం ఉన్నదని. ఏపీ ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చెల్లదన్నారు. తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్, కేరళలో, బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరగలేదన్నారు. కేవలం ఏపీ, తెలంగాణలో మాత్రమే వర్గీకరణ జరిగిందన్నారు. ఏపీలో వందలో 90 మంది మాలలు ఉన్నారని, అలాగే తెలంగాణలో 100 మంది ఎస్సీలలో 90 మంది మాదిగలు ఉన్నారని తెలిపారు. ఒక్క నెలలోపు ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు 15% నుంచి 20% పెంచాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగలపై చంద్రబాబుకు ప్రేమ ఉంటే, తన ముఖ్యమంత్రి పదవి వదులుకొని, మాదిగ సామాజిక వర్గానికి సీయం పదవి ఇవ్వాలన్నారు. లేదా కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా సంతోషిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లెనిన్ ప్రసాద్, భాస్కర్ పలువురు దళిత సంఘాలు నాయకులు, విద్యార్థి, యువజన సంఘం, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రయాణికులు చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పండగ సందర్భంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ఆర్టీసీ బస్సుల్లో, బస్టాండ్ లలో చోరీలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున వలన జాగ్రత్తలు పాటించాలని మైదుకూరు పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సోమవారం మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రద్దీగా ఉన్న సమయంలో బంగారు గొలుసులు, డబ్బులు దోచుకొనే అవకాశం ఉందని తెలిపారు. ప్రయాణికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి చేసే అవకాశం ఎమ్మెల్యే వరదకు వుంది




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు అభివృద్ధి చేసే అవకాశం ఎమ్మెల్యే వరదకు ప్రస్తుతం వుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష తెలిపారు. సోమవారం ఈ విషయమై ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం ప్రజలకు అసహనాన్ని కలిగించిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రధానంగా ఎరువు, పోలీసుల వ్యవహారాలపై మాత్రమే స్పందిస్తున్నారని, ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తవుతున్నప్పటికీ పరిస్థితులు మారలేదని ప్రజలు విమర్శిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలను వినడం, ప్రభుత్వాన్ని నిలదీసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం ముఖ్యమని ఆయన డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరులోని నీటి పైపు లైన్ శిథిలావస్థకు చేరి, నీరు కలుషితం అవుతున్న సమస్యపై ఇర్ఫాన్ భాష తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ కౌన్సిలర్లు ఇప్పుడు టిడిపి లో ఉన్నా, వారు అసాంఘిక కార్యకలాపాలను ఆపారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదనంగా గత ప్రభుత్వంలో ఆగిపోయిన జగనన్న ఇళ్లు అంశంపై ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదని కూడా విమర్శించారు. ఇక పోలీసులు అర్ధరాత్రి కూడా విధులు నిర్వహిస్తూ, మద్యం వ్యాపారులను కట్టడి చేయడం, 2 టౌన్ సిఐ సదా శివయ్య చర్యలు ప్రజల్లో ప్రశంసలు పొందుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే పోలీసుల పనిని గౌరవించి, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. అలాగే అభివృద్ధి ఆలస్యం, అసాంఘిక కార్యకలాపాలపై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రజలు నాయకులను తమ సమస్యలు ప్రశ్నించకపోతే, అభివృద్ధి ఆలస్యం జరుగుతుందని అన్నారు.


## జ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో శాంతి హెూమం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని రాజారెడ్డి వీధిలో ఉన్న జ్ఞాన సరస్వతీ దేవి దేవాలయం నందు మూల నక్షత్ర అక్షరా భ్యాసాలు, శాంతిహో మం ఘనంగా జరిగింది. ఇందులో దక్షిణ కాశీ పుష్ప గిరి గిరిప్రదక్షిణ ప్రచారం నిర్వహించిన శ్రీ పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి, సభ్యులు ప్రవచనా సామ్రాట్ మాదుగుల శివశ్రీ శర్మ, సత్య నారాయణ గాంధీ,శ్రీ జగన్నాథ మారెమ్మ దేవస్థాన కార్యనిర్వకులు సట్టి భాస్కర్,వా రాహి ఉపాసకులు వరప్రసా ద్,బద్వేల్ మల్లికార్జున,మాస్టర్ మనీష్ లు పాల్గొన్నారు, గిరిప్రదక్షిణ ద్వారా హిందూ ఐక్యత, ప్రకృతి ఆరాధనకు కృషి చేస్తున్న న్యాయవాది సట్టి భారవిని దేవాలయం ధర్మకర్త ముని స్వామి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఊల సుహాంత్, సుధీప్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ కోడి రమణ కుమారుని వివాహ వేడుకలు

### వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని కదిరోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ లో సోమవారం కౌన్సిలర్ కోడి రమణ, సతీమణి రాధా ల కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళల వివాహ వేడుకలకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్, ముదిగుబ్బ మండల నాయకుడు హిందూపూర్ నారాయణరెడ్డి లు హాజరై నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీభవ, అని వివాహ బంధం అది పవిత్రమైనదని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందించారు. అనంతరం వివాహ వేడుకలకు హాజరైన నాయకులతో వారు కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కోడి రమణ బంధుమిత్రులు తదితరులు వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.


## అమ్మవారి సేవలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు లోని ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంల్లో భాగంగా ఆలయ ఆర్యవైశ్యులు ఆహ్వానం మేరకు సోమవారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు లు హాజరుకాగా ముందుగా ఆర్యవైశ్య కమిటీ సభ్యులు స్వాగతం పలికి అమ్మవారికి వేద పండితులచే విశేష పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించి అనంతరం ఆర్య వైశ్యులు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ను దృశ్యాలువ గజమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆర్యవైశ్యులతో శరన్న వరాత్రుల ఉత్సవాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారుగాని సురేష్ యాదవ్, పోలు రామమోహన్ రెడ్డి, నాగరాజు యాదవ్, అంది శ్రీనివాసులు, తాహిర్ హుస్సేన్, కోనేటి హరినాథ్, పంగా సుబ్బరాయుడు,, భాస్కర్ రెడ్డి,టీడీపీ కార్యకర్తలు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మహెూత్సవం

### అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తిశ్రద్ధలతో గుడుత్సవం



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలో వెలిసి అన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన మునందు దేవీ నవరాత్రుల సందర్భంగా ఎని మిదవ రోజు అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వెండి పల్లకిలో అలంకరించేందుకు ప్రత్యేకముగ తెప్పించిన వివిధ రకాల సువాసన విరజిల్లే పూలతో అమ్మవారిని సరస్వతి దేవి అలం కార మును భక్తులు నేత్రపర్వముగా చూసేలా అలంకరించి అత్యంత వైభవముగా గుడి ఉత్సవ కార్యక్రమాని నిర్వహించారు. మొదట అమ్మవారి గోత్రికులైనటువంటి పెండ్లికుల గోత్రానికి చెందినటువంటి కడప వాస్తవ్యులు ఉరిమి వంశీయులు ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి తమ ఇంటి ఆడబిడ్డ అనే సంకల్పముతో మొదట అమ్మవారికి ఒడి బియ్యం వల్లించి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వచ్చిన వారిని మంగళ వాయిద్యాలు నడుమ ఆర్యవైశ్య వర్తక ఆధ్వర్యంలో అమ్మవారి శాల సన్నిధి వరకు ఆలయ మర్యాదలతో తీసుకెళ్లి అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం దేవీ నవరాత్రుల సందర్భంగా ఉభయ దాతలు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలు అమ్మవారి సన్నిధికి తీసుకొని వచ్చి అనంతరం వారి సమక్షంలో మొట్టమొదటిసారిగా అమ్మవారి పల్లకిని ఉభయ దాతలు అమ్మవారి గుడి చుట్టూ తిప్పిన అనంతరం పలువురు మహిళలు భక్తులుఅమ్మవారి గుడి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం ఉభయ దాతలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు కోలాటం ప్రదర్శన నిర్వహించారు. కోలాటాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.